క్లుప్తంగా

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



చిన్నారులతో జిల్లా ప్రాసిక్యూషన్ డైరెక్టర్ డా.మంజులదేవి, ఉపాధ్యాయులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట సీతామెడోస్ కాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం ఘనంగా చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రంగారెడ్డి, మేడ్చెల్, వికారాబాద్ జిల్లాల ప్రాసిక్యూషన్ ఆఫ్ డిప్యూటీ డైరెక్టర్ డా.పి.మంజులాదేవి హాజరయ్యారు. చిన్నారులకు కాన్వొకేషన్ పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ ప్రమీలాదేవి, ప్రిన్సిపాల్ శ్రావణి, డీఐ క్రాంతికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తూళ్ల వీరేందర్‌గౌడ్

తుక్కుగూడ: మున్సిపాలిటీలో దేవేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు బరిగెల రాజుగౌడ్, కాటం భాస్కర్‌గౌడ్, జపాల సుధాకర్, విలాస్, రఘుపతి, కృష్ణ, దేవేందర్‌నాయక్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

నందిగామ: గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా కృషి చేయాలని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. మండల కేంద్రమైన నందిగామలో జెడ్పీ నిధులు రూ.5లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యులు కొమ్ము కృష్ణ, దేపల్లి కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, నాయకులు రాములు, నర్సింలు, శ్రీకాంత్‌గౌడ్, కృష్ణగౌడ్, సుమన్, జంగయ్య, వెంకట్‌రెడ్డి, లింగం, సురేశ్, దామోదర్ రెడ్డి, ఈశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత

మొయినాబాద్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతత చేకూరుతుందని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజ్‌దేశ్‌పాండే గురుస్వామి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కనకమామిడి అయ్యప్ప దేవాలయంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో నీ గానమే నా ప్రాణం పాట ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని దేవాలయంలో ఏర్పాటు చేసిన 18 మెట్ల మహాపడి పూజచేశారు. అనంతరం నీ గానమే నా ప్రాణం పాట ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ గౌరవ సలహాదారులు కేశవశర్మ, కిట్టు గురుస్వామి, రాంచందర్, కుంటి వెంకట్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్ చారి, వివిధ గ్రామాల అయ్యప్ప భక్తులు, స్వాములు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్

నందిగామ: నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ శివ శంకర్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని చేగూరులో బుధవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింహాయాదవ్, నాయకులు కుమార్‌గౌడ్, మంకాల శ్రీశైలం, శివకుమార్, వీరేందర్, సాములయ్య, శ్రీనివాస్, భాస్కర్, యాదయ్య, రవితేజ, గిరి, నర్సింహ, వెంకటాచారి, రాజశేఖర్, నరేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తోల్‌కట్టలో..

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని తోల్‌కట్ట గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, నాయకులు, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బి.సత్యనారాయణ, శ్రీనివాస్‌ముదిరాజ్, తోల్‌కట్ట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాకలి శ్రీశైలం, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

కేశంపేట: మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో 250 మందికి వైద్యులు కంటి పరీక్షలను నిర్వహించారు. వీరిలో 50 మందికి కంటి ఆపరేషన్‌లు, 44 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవీన్‌కుమార్, మల్లేశ్‌యాదవ్, జమాల్‌ఖాన్, నరేశ్‌యాదవ్, లక్ష్మయ్య, జగన్‌రెడ్డి, దర్శన్, కృష్ణ, వెంకటేశ్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన ‘ఇందిరమ్మ’

పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ప్రజాపాలన చేపట్టింది. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. హడావిడిగా లబ్ధిదారులను ఎంపిక చేసింది. చేస్తోంది. కానీ.. గడిచిన ఏడాది కాలంగా ఏ ఒక్కరికీ డబ్బులు ఇవ్వలేదు. అయినప్పటికీ కొందరు అర్హులు అప్పు చేసి బేస్మెంట్ వరకు నిర్మించగా.. చాలా మంది ముందుకు రావటం లేదు. సర్కారు ఇచ్చే ఐదారు లక్షలతో ఇళ్లు పూర్తవుతుందా అని పేర్కొనడం గమనార్హం.



మహేశ్వరం: పెద్దమ్మతండాలో బేస్మెంట్ పూర్తి చేసిన లబ్ధిదారుడు

బేస్మెంట్లకే నిర్మాణం పరిమితం

- పట్టించుకోని అధికార యంత్రాంగం
- నయాపైస రాలేదంటూ లబ్ధిదారుల ఆందోళన
- ఐదారు లక్షలకు ఇళ్లవుతుందా అంటూ నిరుత్సాహం

మహేశ్వరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నత్తనడకన సాగుతోంది. స్కీం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. మండలంలోని 30 గ్రామాల్లో పెద్దమ్మతండా పంచాయతీని.. ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతుభరోసా పథకాల అమలుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఇళ్ల పథకం కింద 41 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అందులో 9 మంది.. ఇంటి నిర్మాణం చేసుకునేందుకు ముందుకు వచ్చారు. అందులో నలుగురు బేస్మెంట్ వరకు పూర్తి చేయగా.. మరో ఐదుగురు బేస్మెంట్ నిర్మాణ పనులు చేపట్టారు. అవి ఒకటిరెండు రోజుల్లో పూర్తవుతుండగా.. మరో 32 మంది ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదు. కొందరు ఉన్న ఇళ్లు కూల్చి ఎక్కడ ఉండాలని, మరి కొందరు ప్రభుత్వం ఇచ్చే రూ.5, 6 లక్షలతో ఇళ్లు పూర్తవుతుందాని, ఇంకొందరు డబ్బులు ఉన్నప్పుడే ఇంటిని నిర్మించుకుంటామని పేర్కొంటున్నారు. ఆలస్యం అయినా.. సర్కారు ఇచ్చే డబ్బులకు మరిన్ని కలిపి పెద్దగా ఇళ్లు కట్టిస్తామని స్పష్టంచేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఇదే అంశంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాల్సిన అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలు చెపట్టడం లేదు. మండలంలోని మిగతా 29 గ్రామాల్లో స్థలం ఉండి ఇళ్లు లేని వారి జాబితా తయారు చేసి, 5 నుంచి 10 పేర్లు సిద్ధం చేసుకోవాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయని మండల అధికారులు పేర్కొనడం గమనార్హం.



మహేశ్వరం: పెద్దమ్మతండాలో లబ్ధిదారుడి ఇంటి నిర్మాణానికి ముగ్గు పోస్తున్న అధికారులు

తుది జాబితాకు కసరత్తు

మీర్‌పేట: ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మీర్‌పేట కార్పొరేషన్‌లో లబ్ధిదారుల ఎంపిక (తుది జాబితా) ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. సొంత స్థలం ఉండి ఇళ్లు లేని వారు 358 ఉండగా, ఇంటి స్థలాలు లేని వారు 7,486 మంది ఉన్నారని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం గుర్తించిన వారిని కూడా మరోసారి స్క్రీనింగ్ చేస్తున్నామని తెలిపారు. నెలాఖరు వరకు నిజమైన లబ్ధిదారుల లిస్టును ప్రభుత్వానికి పంపిస్తామని, ప్రభుత్వ ఆదేశానుసారం నిర్ణయం తీసుకుంటామన్నారు.

ప్రారంభం కాని పనులు

తుక్కుగూడ: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పురపాలిక సంఘం పరిధిలో నేటికీ ప్రారంభం కాలేదు. మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజాపాలనలో ఇళ్ల కోసం 911 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 420 మందికి ఇళ్లను మంజూరు చేశారు. నిర్మాణాలు త్వరగా ప్రారంభించి, పూర్తి చేయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు

షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు నన్నూరు నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు నర్సిరెడ్డిని ఘనంగా సత్కరించారు.

ఘనంగా స్వామివారి కల్యాణోత్సవం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవాలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణం, హోమం, చక్రాబ్ది మండల ఆరాధన, గరుడ సేవ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కోట జనార్ధన్, పాలాది శివకుమార్, అంజయ్య, బిజ్జుల గోపాలకృష్ణ, ఏలూరి లింగం తదితరులు పాల్గొన్నారు.



స్వామికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న టీటీడీ బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి

కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు

కొత్తూరు: మున్సిపాలిటీలల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా బుధవారం కొత్తూరు పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్‌గా విధులు నిర్వహిస్తున్న కార్మికుల పరిస్థితులు దయనీయంగా ఉన్నట్లు వివరించారు. విధుల్లో భాగంగా రోడ్డు ప్రమాదాలకు గురైతే అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. వారందరికీ వారంతపు సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాలు జీఓలు తెస్తున్న అమలుకావడం లేదని విమర్శించారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరారు. ఈ నెల 12న నిర్వహిస్తున్న జిల్లా మహాసభలో మున్సిపల్ కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రెడ్డి, సంజీవ, జంగయ్య, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పర్వతాలు

తహసీల్దార్‌కు రైతు కృతజ్ఞతలు

కడ్తాల్: ఒక గ్రామంలో ఒకే పేరుగల ఇద్దరు రైతులు ఉన్నారు. అందులో ఒకరి ధరణిలోంచి తొలగించాల్సిన భూమిని మరో రైతు ధరణిలో నుంచి తొలగించారు. దీంతో బాధిత రైతు మూడేళ్లుగా సమస్య పరిష్కారం కోసం తిరగగా.. తాజాగా తహసీల్దార్ సమస్యను పరిష్కరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధి సాలార్‌పూర్ గ్రామంలో నేనావత్ ఘాంస్య అనే పేరు కలిగిన ఇద్దరు రైతులు ఉన్నారు. దీంతో 2022లో పెండింగ్ మ్యుటేషన్ ఆప్షన్ ద్వారా ధరణి సర్వే నంబర్ 86లో నుంచి 20 గుంటల భూమిని ఒకరి నుంచి తొలగించాల్సింది పోయి.. మరొకరిది తొలగించారు. దీంతో బాధిత రైతు ఘాంస్య.. సమస్య పరిష్కారం కోసం మూడు సంవత్సరాలుగా తిరిగాడు. ఈ క్రమంలో జరిగిన విషయాన్ని ఇటీవల తహసీల్దార్ ముంతాజ్‌కు వివరించాడు. తన భూమిని ధరణిలో నమోదు చేయించాలని కోరాడు. స్పందించిన తహసీల్దార్ దస్త్రాలను పరిశీలించి, ధరణిలో తప్పుగా నమోదయిన విస్తీర్ణం తొలగించారు. అనంతరం కలెక్టర్ ఆమోదం మేరకు సంబంధిత ఘాంస్య నాయక్ భూమిని ధరణిలో నమోదు చేశారు. అనంతరం బుధవారం రైతుకు తహసీల్దార్ పాస్‌బుక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు బాధిత రైతు కృతజ్ఞతలు తెలిపారు.



రైతుకు పాసుబుక్‌ను అందజేస్తున్న తహసీల్దార్

వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి

ఎంపీడీఓ కుసుమమాధురి



ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ కుసుమమాధురి

ఆమనగల్లు: వేసవి నేపథ్యంలో ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ కుసుమ మాధురి సూచించారు. బుధవారం మండల పరిధి పోలెపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఆమె పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. గ్రామంలోని నర్సరీ, ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కూలీలకు బిల్లులు ఎప్పటికప్పుడు రికార్డు చేసి ఇస్తున్నామని, సాంకేతిక కారణాలతో ఇబ్బందులు కలుగుతున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా లబ్ధిదారులకు బేస్మెంట్ లెవెల్ వరకు పనులు పూర్తి చేసుకుంటే, మొదటి బిల్లులు కోసం.. ఉన్నతాధికారులకు సంబంధిత వివరాలను అందజేస్తామని పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి

షాద్‌నగర్: రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నేతలు తమ సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్‌లో పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల సురేశ్ అధ్యక్షతన మండల బూత్ కమిటీలు, శక్తి కేంద్రం ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు తగిన విధంగా కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లి చైతన్య పరచాలన్నారు. అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే విధంగా నాయకులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బీజేపీ జెండాను ఎగురవేయాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్ గుప్తా, నాయకులు దొడల వెంకటేశ్, ఎంకనోళ్ల వెంకటేశ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు సత్కారం

షాద్‌నగర్: శ్రీరామనవమి శోభాయాత్రను విజయవంతం చేసినందుకుగాను హిందు వాహిని సంస్థ నాయకులు బుధవారం ఏసీపీ రంగస్వామి, పట్టణ సీఐ విజయ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. శోభాయాత్రకు గట్టి బందోబస్తు కల్పించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా శోభాయాత్ర విజయవంతం చేసినందుకు నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ, సీఐని నాయకులు సత్కరించి మెమొంటోలు అందజేశారు. హిందువాహిని నాయకులు చెట్ల వెంకటేశ్, గుడాల రమేశ్, మహేశ్, శేఖర్‌గౌడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి

మంచాల: ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని లోయపల్లి సబ్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ అనిఫా సూచించారు. బుధవారం లోయపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషక అభియాన్ ర్యాలీలో ఆమె మాట్లాడారు. బాలింతలు, గర్భిణులు, మూడు సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలన్నారు. పోషకాలు తీసుకున్నవారు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీశ్, ఆర్ఐ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ యాట భాస్కర్, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

22 వరకు వారోత్సవాలు

కడ్తాల్: మండల పరిధి మక్తమాధారం గ్రామంలో బుధవారం పోషణ పక్షం వారోత్సవాలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శబరి మాట్లాడుతూ, పోషణ పక్షం వారోత్సవాలు ఈ నెల 22 వరకు కొనసాగుతాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలు, చిన్నారులకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఆశ వర్కర్ అనిత, చిన్నారులు ఉన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర

కందుకూరు: రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడ, జైత్వారం, పులిమామిడి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మన రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. అందుకు కాంగ్రెస్ అండగా నిలబడుతుందన్నారు. దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొక్క సంజీవరెడ్డి, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, బొక్క భూపాల్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, రాణాప్రతాప్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఎండీ ఖదీర్, హనుమంత్‌రెడ్డి, సులేమాన్, పాండురంగారెడ్డి, రూప్లానాయక్, కృష్ణయ్య, అంజయ్య, దేవేందర్‌రెడ్డి, శివారెడ్డి, సత్యనారాయరెడ్డి, ముత్యంరెడ్డి, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ సేవలు ప్రశంసనీయం

కడ్తాల్: నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎన్ఎస్‌యూఐ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, నాయకులు గంట ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఏడాదిలోపే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని పేర్కొన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు ఏ విధంగా పనిచేశారో, రానున్న స్థానిక ఎన్నికల్లో అదే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ యాటగీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు జహంగీర్‌అలీ, రాజేశ్, భానుకిరణ్, సత్యం, ఇమ్రాన్, హీరాసింగ్, రవి, తులసీరాం, మల్లేశ్, శ్రీకాంత్, విజయ్, పవన్, జశ్వంత్, దినేశ్ తదితరులు ఉన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

దళితులను అణిచివేస్తున్న బీజేపీ

జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

మహేశ్వరం: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దళితులు, బీసీలు, మైనార్టీలను అణిచివేస్తోందని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్న తూప్ర, పెద్దమ్మ తండా, నల్ల చెర్వుతండా, మాణిక్యమ్మగూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించి బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేడ్కర్‌ను అవమానపరుస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు వ్యవహరిస్తున్నాయన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ గత పదేళ్ల నుంచి ప్రజాస్వామ్యం, రాజ్యంగాన్ని అవహేళన చేస్తుందన్నారు. రాజ్యంగ విలువలను కాలగర్భంలో కలిపేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని ఆమె ఆరోపించారు. పార్లమెంట్ వేదికగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజ్యంగ నిర్మాత బీఆర్.అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలను అభ్యంతరం వ్యక్తం చేశామన్నారు. కాంగ్రెస్‌తోనే దేశంలో దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నర్సింహ, మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు నడికూడ శివ, శివగంగ ఆలయ చైర్మన్ అల్లె కుమార్, పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ గౌడ్, విఠల్‌నాయక్, హరినాథ్‌గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెండ్యాల బాల్‌రాజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లూరు రాజు, మండల మైనార్టీ సెల్ సీనియర్ నాయకుడు అదిల్, మాజీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజునాయక్, మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.బాల్‌రాజ్, సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర చంద్రమోహన్, నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన



చేవెళ్ల: నిరసన తెలుపుతున్న నాయకులు



షాద్‌నగర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చేవెళ్ల: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు పేదలకు భారంగా మారుతున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆరోపించారు. మున్సిపాటీలో బుధవారం సీపీఐ పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి కె.రామస్వామి అధ్యక్షతన ర్యాలీ, నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలోని పేద ప్రజలు బతుకులు ఆగమవుతున్నాయని మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ పేదప్రజలను ఆగం చేస్తున్నారన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగే వరకు సీపీఐ పార్టీ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో మండలాల కార్యదర్శులు సత్తిరెడ్డి, శ్రీనివాస్, సుధీర్, జంగయ్య, నాయకులు అంజయ్య, మంజుల, శివ, లలిత, సుగుణమ్మ, పెంటయ్య, శ్రీకాంత్, యాదగిరి, బాబురావు తదితరులు ఉన్నారు.

ధరలను వెంటనే తగ్గించాలి

కొందుర్గు: పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో కొందుర్గు బస్టాండ్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన ఎంపీఓ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

ధరల పెంపుతో నిరుపేదలపై భారం

షాద్‌నగర్: ధరల పెంపుతో నిరుపేదలపై భారం పడుతుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్ ఆరోపించారు. ఇంధనం, గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బుధవారం షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు కార్యక్రమంలో నాయకులు కొంకళ్ల చెన్నయ్య, రఘునాయక్, బస్వం, ఇబ్రహీం, కరుణాకర్, వీరేశం, విజయ్‌కుమార్‌రెడ్డి, అందె మోహన్, జమృద్‌ఖాన్, మదన్‌మోహన్‌రెడ్డి, అన్వర్, సందీప్‌గౌడ్, నాగమణి, కృష్ణవేణి, ముబారక్, ఖాదీర్, దిలీప్‌కుమార్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

బీజేపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి

చేవెళ్ల: బీజేపీ ప్రభుత్వం, నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి అధ్యక్షతన మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ.. పార్టీ చేపట్టిన బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని వజయవంతం చేయాలని, ప్రతీ వ్యక్తికి పార్టీ చేస్తున్న సేవలను తెలియజేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు.